


SRI TV

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

ఆదివారం, 21 జూలై 2024




## శవ రాజకీయాల్లో ఆరితేరిన వైసీపీ నాయకుణ్ణి ప్రజలు నమ్మడం లేదు



*** గత ప్రభుత్వంలో చలనం లేని మాజీ ముఖ్యమంత్రి జగన్ కి ఇప్పుడు జనం గుర్తొచ్చారా..?**
*** జగన్ దొంగ మాటలు, నాటకాలను ప్రజలు గమనిస్తున్నారు**
*** వినుకొండలో జరిగిన వ్యక్తిగత కక్షల హత్యకు రాజకీయ రంగు పులిమి పబ్బం గడుపుకోవాలని కుట్ర**
*** శాసనసభ సమావేశాలకు డుమ్మా కొట్టడానికే ఢిల్లీలో ధర్నా డ్రామా**
*** గత ప్రభుత్వంలో ప్రజలు అన్ని రకాలుగా హింసను అనుభవించారు**
*** కూటమి ప్రభుత్వంలో మేనిఫెస్టోలో ప్రతి హామీ నెరవేర్చుతాం**
*** జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ నాగబాబు**

శతఘ్ని న్యూస్: దళితుడైన డ్రైవర్ ను వైసీపీ ఎమ్మెల్సీ హత్య చేసి డెడ్ బాడీని ఇంటికి పార్శిల్ పంపినపుడు ఈ మాజీ ముఖ్యమంత్రి జగన్ కి చట్టం గుర్తుకు రాలేదా..? గత ప్రభుత్వంలో మాస్కులు కావాలని అడిగిన డాక్టర్ సుధాకర్ ను పిచ్చివాడిగా ముద్ర వేసి, ఆత్మహత్య చేసుకునేలా చేసినపుడు ప్రశ్నించాలనే బుద్ధి ఈ జగన్ కి ఏమైంది...? తన అక్కను లైంగికంగా వేధిస్తున్నాడని ఓ వ్యక్తిని ప్రశ్నించిన 13 ఏళ్ల అమర్నాథ్ గౌడ్ ను చెరుకు తోటలోకి తీసుకెళ్లి పెట్రోలు పోసి తగులబెట్టినపుడు ఈ మాజీ సీఎం ఎక్కడున్నారు..? రాష్ట్రంలో 32 వేల మంది ఆడపడుచులు అదృశ్యం అయ్యారని శ్రీ పవన్ కళ్యాణ్ గారు లెక్కలతో సహా చెప్పినా– కనీసం దానిపై సమీక్ష కూడా చేయని ఈ వైసీపీ నాయకుడికి ఇప్పుడు తీరిక దొరికిందా..? అధికారం పోగానే ఇప్పుడు రాష్ట్రం గుర్తుకొచ్చిందా..? అని జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ కొణిదల నాగబాబు గారు ప్రశ్నించారు. అధికారం ఉన్నపుడు నటించి... అధికారం పోయినపుడు నటించడం జగన్ కు అలవాటుగా మారిందని అన్నారు. వినుకొండలో జరిగిన హత్య పూర్తి వ్యక్తిగత కక్షల కారణంగా జరిగిందని, దానికి రాజకీయ రంగు పులిమి లబ్ధి కోసం వైసీపీ నాయకుడు ప్రయత్నిస్తున్నారని చెప్పారు. వినుకొండ హత్య ఘటన, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ వ్యాఖ్యలపై శ్రీ నాగబాబు గారు వీడియో సందేశం ద్వారా స్పందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... "కూటమి ప్రభుత్వం శాంతి భద్రతల పరిరక్షణకు పూర్తి ప్రాధాన్యం ఇస్తుంది. ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు, ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారు ప్రజలకు మంచి చేయాలనే నిబద్ధతతో పాలన చేస్తున్నారు. రాష్ట్ర ప్రగతి, శాంతిభద్రతలపై దూర దృష్టి ఉంది. 2019 నుంచి 2024 వరకు రాష్ట్రంలో జరిగిన విధ్వంస పరిపాలన బహుశా స్వాతంత్ర్య భారతదేశంలో ఎప్పుడూ, ఎక్కడా జరగలేదు. వైసీపీ నుంచి ప్రజలు తమను తాము కాపాడుకున్నారు. వైసీపీ పాలనలో జరిగిన భూ అక్రమాలు, దౌర్జన్యాలు, దాష్టీకాలు అన్నిఇన్ని కావు. ఎక్కడికెళ్లినా ప్రజలు ఎంతో వేదనతో మాతో పంచుకున్న విషయాలు ఎన్నో ఉన్నాయి. అప్పట్లో వైసీపీ నాయకుల దాడులు, దౌర్జన్యాల గురించి కనీసం నోరు విప్పని మాజీ ముఖ్యమంత్రి జగన్ ఇప్పుడు రాష్ట్రానికి ఏదో మేలు చేసినట్లు డ్రామాలు అడుతున్నారు. ఈ డ్రామాలు, రౌడీయిజం చూసే ప్రజలు ఎన్నికల్లో మీకు తగిన బుద్ధి చెప్పారనేది గుర్తుంచుకోండి.

*** గంజాయికి కేరాఫ్ చేశారు**

గత ప్రభుత్వ హయాంలో గంజాయికి కేరాఫ్ గా ఆంధ్రప్రదేశ్ ను చేసేశారు. వినుకొండ రషీద్ హత్యలో కూడా నిందితుడు గంజాయి తీసుకొని విచక్షణారహితంగా నడిరోడ్డుపై హత్య చేసినట్లు ప్రాథమికంగా ఒక సమాచారం ఉంది. ప్రతి చోటా గంజాయి దొరికేలా గత ప్రభుత్వం నేరస్థులను ప్రోత్సహించిన తీరే దీనికి ప్రధాన కారణం. అన్ని విషయాలు పోలీసులు చెబుతారు. రషీద్ కుటుంబాన్ని వైసీపీ నాయకుడు పరామర్శించడం వరకు ఎలాంటి అభ్యంతరం లేదు. అక్కడ కూడా జగనన్న నవరత్నాలు గురించి చెప్పుకోవడం అతని అజ్ఞానానికి పరాకాష్ట. పరామర్శకు వెళ్లి ఏం మాట్లాడాలో కూడా తెలియని స్థితిలో జగన్ ఉన్నారు. గత ప్రభుత్వ హయాంలో జంగారెడ్డిగూడెంలో కల్తీసారా తాగి సుమారు 20 మంది వరకు మృత్యువాత పడితే, సాక్షాత్తూ సీఎం హోదాలో ఉన్న వ్యక్తి శాసనసభలో అవన్నీ సహజ మరణాలు అని ఎలాంటి విచారణ లేకుండా చెప్తారు..? కౌలు రైతులు కొన్ని వేల మంది ఆత్మహత్యలు చేసుకుంటే కనీసం అప్పటి ప్రభుత్వానికి చీమ కుట్టినట్లు కూడా లేదు. ఇప్పుడు మీ రాజకీయానికి ఓ వ్యక్తిగత హత్యను వాడుకునే శ్రద్ధ... గత ప్రభుత్వ పాలనలో పేదోడి బతుకు కుప్పకూలుతున్నా లేకపోయింది. ఇది మీ అసలు నైజం. ఎవరైనా చనిపోతే దాన్ని మనకు అనుకూలంగా, మన ఎదుగుదలకు ఎలా వాడుకోవాలనే దృష్టి వైసీపీ నాయకుడిది. అంతే తప్ప ప్రజలపై ప్రేమ, వారి పట్ల కనీస మానవత్వం కూడా లేని నాయకుడు మాజీ ముఖ్యమంత్రి. ఇకనైనా జగన్ శవ రాజకీయాలు మానుకోవాలి.

*** శాసనసభకు రండి... ఎవరూ ఏమీ అనరు**

ప్రభుత్వం ఏర్పాటు అయి నెలన్నర కాలేదు. ఓ నిర్మాణాత్మక రాజకీయ పార్టీగా బాధ్యతగా వ్యవహరించాల్సిన వైసీపీ ఇప్పుడు అర్జెంటుగా ఢిల్లీ వెళ్లి రాష్ట్రపతి పాలన పెట్టాలని కోరుతామని, ధర్నా చేస్తామని చెప్పడం నిజంగా హాస్యాస్పదంగా ఉంది. ఇప్పటికీ గత ముఖ్యమంత్రి మాటల్లో, ప్రవర్తనలో మార్పు లేదు. ఆయనకు సలహాలు ఇస్తున్న వారు మారలేదు. ఈ నెల 22వ తేదీ నుంచి మొదలుకానున్న శాసనసభ బడ్జెట్ సమావేశాలకు డుమ్మా కొట్టడానికే వైసీపీ నాయకుడు కొత్త డ్రామా ఆడుతున్నట్లు కనిపిస్తోంది. ప్రజా సమస్యలను చర్చించే వేదిక అయిన శాసనసభను ఎదుర్కోవడానికి మీకెందుకు అంత భయం..? పోని వ్యక్తిగతంగా మిమ్మల్ని ఏమీ అనొద్దని కూటమి పక్షంలోని అందరూ ఎమ్మెల్యేలతో నేను మాట్లాడుతాను. మీరు శాసనసభకు రండి. మీకు ప్రతిపక్షహోదా లేకపోయినా, ప్రతిపక్ష పార్టీ గా ప్రజల సమస్యలను సభ దృష్టికి తీసుకురావాల్సిన బాధ్యత ఉంది. శాసనసభను ఎగ్గొట్టడానికి రకరకాల ఎత్తులు వేయొద్దు. ధైర్యంగా ముందుకు రండి. కూటమి ప్రభుత్వాన్ని శాసనసభలో ప్రశ్నించండి.

*** దొంగ మాటలు చెప్పొద్దు**

ఇప్పటికైనా ప్రజల కోసం నిజాయతీగా నిలబడటం వైసీపీ నేర్చుకోవాలి. దొంగమాటలు, నాటకాలు చేయకుండా ప్రజల కోసం, వారి తరఫున నిలిస్తే కచ్చితంగా ప్రజలు హర్షిస్తారు. ప్రభుత్వం వచ్చి 40 రోజులకే ఏం చేయడం లేదు... ఏమీ జరగడం లేదు అంటూ విషప్రచారం మొదలుపెట్టారు. ప్రతి హామీ అమలు చేసే బాధ్యత కూటమి ప్రభుత్వం తీసుకుంటుంది. శ్రీ చంద్రబాబు నాయుడు గారు, శ్రీ పవన్ కళ్యాణ్ గారు ప్రజల కోసం, రాష్ట్ర అభివృద్ధి కోసం పని చేస్తున్నారు. వైసీపీ నాయకులు రాజకీయ ప్రాపకం కోసం, రాజకీయ లబ్ధి కోసం కాకుండా నిర్మాణాత్మకంగా వ్యవహరించండి. ఇప్పటికీ మీ నాటకాలు, మీ దొంగమాటలు ప్రజలు గమనిస్తున్నారని గుర్తుంచుకోండి. మీ ప్రభుత్వంలో సాధారణ ప్రజలు పడిన బాధలు, దీన గాధలు అందరికీ గుర్తున్నాయి. ఇప్పుడు అర్జంటుగా మీరు చేస్తున్న యాగీ ఎందుకో కూడా ప్రజలు గమనిస్తున్నారు. చెప్పుడు మాటలు, పిచ్చి మాటలు వినొద్దని వైసీపీ నాయకుడికి సలహా ఇస్తున్నాను. వైసీపీ రాష్ట్రానికి చేసిన ద్రోహం నుంచి బయట పడాలంటే కనీసం 2 సంవత్సరాలు కూడా సరిపోదు. అన్ని వ్యవస్థలను, రంగాలను గత ప్రభుత్వం ఎంత భ్రష్టు పట్టించిందో అందరికీ తెలుసు. కూటమి ప్రభుత్వం వచ్చిన దగ్గర నుంచి ఇష్టానుసారం విష ప్రచారానికి తెరలేపారు. గత ప్రభుత్వం ఏర్పడినప్పుడు మేం కనీసం 6 నెలల సమయం ఇవ్వాలని వేచి చూశాం. ఇప్పుడు వైసీపీ నేతలు మాత్రం మొదటి రోజు నుంచి ప్రభుత్వంపై బురద జల్లుతున్నారు. వైసీపీ బురద జల్లినా, సమస్యను పక్కదోవ పట్టించాలని చూసినా గత ప్రభుత్వంలో వైసీపీ నాయకులు, ప్రజాప్రతినిధులు చేసిన ప్రతి అన్యాయం, అక్రమానికి ప్రజా కోర్టులో సమాధానం చెప్పాల్సిందే. శవ రాజకీయాల్లో ఆరితేరిన వైసీపీ నాయకుడి మాట నమ్మడం ప్రజలు ఎప్పుడో మానేశారు. ఇప్పటికైనా రాజకీయ లబ్ధిని, రాజకీయ కోణాన్ని వైసీపీ పక్కన పెట్టి రాష్ట్రాన్ని గాడిలో పెట్టేందుకు కూటమి ప్రభుత్వానికి తగిన సహాయ సహకారాలు అందించాల్సిన అవసరం ఎంతైనా ఉంది'' అన్నారు.

## వరద సహాయక చర్యల్లో అధికారులకు సహకరించండి



శతఘ్ని న్యూస్: రాష్ట్రంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల మూలంగా, వరదల వల్ల ప్రజలు ఇబ్బందులు పాలవుతున్నారని జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ కె. నాగబాబు ఒక ప్రకటనలో ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఇప్పటికే అప్రమత్తమై సహాయక చర్యలకు ఉపక్రమించింది. రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు, ఉప ముఖ్యమంత్రివర్యులు అధికారులతో ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షిస్తున్నారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యల్లో అధికారులకు సహకరించవలసిందిగా జనసేన నాయకులు, శ్రేణులకు విజ్ఞప్తి చేస్తున్నాను. తాగు నీరు, ఔషధాలు, ఆహారం అందించగలరు. మరో రెండు రోజులు వర్షాలు ఉంటాయని వాతావరణ హెచ్చరికలు ఉన్న నేపథ్యంలో ప్రజలను అప్రమత్తం చేయడంలోను, లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షితంగా తరలించడంలోను తోడ్పాటు ఇవ్వగలరని శ్రీ నాగబాబు కోరారు.

SRI TV

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

ఆదివారం, 21 జూలై 2024




## సింగపూర్ యూనివర్సిటీలో మాస్టర్స్ పట్టా పొందిన శ్రీమతి అనా కొణిదెల




శతఘ్ని న్యూస్: రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు, జనసేన అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారి సతీమణి శ్రీమతి అనా కొణిదెల గారు సింగపూర్ యూనివర్సిటీ నుంచి మాస్టర్స్ డిగ్రీ పొందారు. శ్రీమతి అనా గారికి ఇది రెండో మాస్టర్స్ డిగ్రీ. నేషనల్ యూనివర్సిటీ ఆఫ్ సింగపూర్ లో వైభవంగా నిర్వహించిన స్నాతకోత్సవంలో పట్టా స్వీకరించారు. ఆగ్నేయాసియా దేశాల కళలు, సామాజిక విజ్ఞానం (ఆర్ట్స్ మరియు సోషల్ సైన్సెస్) లో ఆమె ఈ మాస్టర్స్ చేశారు. మాస్టర్స్ పట్టా పొందినందుకు సతీమణికి శ్రీ పవన్ కళ్యాణ్ గారు అభినందనలు తెలిపారు. శ్రీమతి అనా కొణిదెల గారు రష్యాలోని సెయింట్ పీటర్స్‌బర్గ్ స్టేట్ యూనివర్శిటీలో చదివారు. అక్కడ ఓరియంటల్ స్టడీస్ లో హానర్స్ పట్టా పొందారు. ఆసియా దేశాల చరిత్ర, భాషలు, జీవన విధానంపై అధ్యయనానికిగాను తొలుత డిగ్రీ పొందారు. ఆ అధ్యయనంలో థాయిలాండ్ చరిత్ర ఒక ప్రత్యేక సబ్జెక్ట్ గా ఉంది. సెయింట్ పీటర్స్‌బర్గ్ స్టేట్ యూనివర్శిటీలో ఉండగానే మూడు భాషలు కూడా నేర్చుకున్నారు. ఆ తర్వాత బ్యాంకాక్‌లోని చులాలాంగ్‌కార్న్ యూనివర్సిటీ నుంచి థాయ్ స్టడీస్‌లో శ్రీమతి అనా గారు మొదటి మాస్టర్స్ డిగ్రీ సాధించారు.

## వరద బాధితులకు కూటమి నాయకులు అండగా ఉండండి: ఎమ్మెల్యే బొలిశెట్టి పిలుపు



శతఘ్ని న్యూస్: తాడేపల్లిగూడెం నియోజకవర్గంలో తుఫాను ప్రభావంతో వరద ముప్పు మరింత పెరిగే ప్రమాదం ఉందని కూటమి నాయకులంతా రోడ్లపైకి వచ్చి ప్రజలకు సాయం అందించాలని ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. పెంటపాడు మండలంలో దర్శపర్రు, వల్లూరు పల్లి, రాచర్ల, రావిపాడు, బి కొండెపాడు,మీనవల్లూరు, రామచంద్రపురం గ్రామాల్లో శనివారం ఆయన ముంపు ప్రాంతాలను పరిశీలించారు. ఆయనతో రైతులు తమ సమస్యలపై విన్నవించారు. ఈ సందర్భంగా బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ నియోజకవర్గంలో భారీగా 20000 ఎకరాల్లో పంట నష్టం వాటిల్లిందని ఈ నష్టంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇప్పటికే కలెక్టర్ కు తగిన సూచనలు చేశారన్నారు. రాబోయే రెండు రోజుల్లో వర్షం కురిచే అవకాశం ఉన్నందున ప్రజలకు ఏ సహాయం కావాల్సి వచ్చినా కూటమి నాయకులు దగ్గరుండి సహాయక చర్యల్లో పాల్గొనాలని సూచించారు. వారితోపాటు గ్రామాల్లో మండల స్థాయిలో అధికారులు చర్యలు పర్యవేక్షిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ వలవల బాబ్జి, కూటమి నాయకులు, రైతులు, మరియు వ్యవసాయ అధికారులు, రెవెన్యూ అధికారులు, మండల పరిషత్ అధికారులు, సచివాలయ సిబ్బంది, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.



## పవన్ కళ్యాణ్ కు కేంద్ర బలగాలతో రక్షణ కల్పించాలి: చిల్లపల్లి



శతఘ్ని న్యూస్: గుంటూరు జిల్లా, తాడేపల్లి, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు ప్రమాదం పొంచి ఉంది అనే కథనంపై జనసేన మంగళగిరి ఇంచార్జ్ చిల్లపల్లి శ్రీనివాసరావు స్పందించారు. మా అధినేత పవన్ కళ్యాణ్ దేశ, రాష్ట్ర రాజకీయాల్లో కీలక పాత్ర పోషించారు. అటువంటి పవన్ కళ్యాణ్ కు విద్రోహ శక్తుల నుంచి ప్రమాదం పొంచి ఉంది కనుక కేంద్ర ప్రభుత్వం కేంద్ర బలగాలతో రక్షణ కల్పించాలని కోరారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కు రాష్ట్ర ప్రభుత్వం కూడా భద్రత పెంచాలని చిల్లపల్లి అన్నారు.

## అధికారులకు ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ సూచనలు





శతఘ్ని న్యూస్: నరసాపురం నియోజకవర్గ శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ భీమవరం జాయింట్ కలెక్టర్ ని కలిసేందుకు కాళీపట్నం-భీమవరం మార్గాన వెళ్తుండగా రోడ్డు పరిస్థితి చూసి భీమవరం మున్సిపల్ పరిధికి చేరుకోగా డ్రైనేజీ క్లియరెన్స్ పనులు చూస్తూ వాటి పనితీరును ప్రశ్నించారు. సమన్వయంతో రెండు నియోజకవర్గాల డ్రెయినేజీల సమీక్ష చేసుకునేలా ఉండాలని చిన్నచిన్న పనులు సకాలంలో చేయించుకుంటే పెద్ద సమస్యలు తలెత్తకుండా ఉంటాయని అధికారులకు సూచించారు. మున్సిపల్ పరిధి డ్రైనేజీలనీరు నిల్వ ఉండకుండా ఎప్పటికప్పుడు వెళ్లేలా కింద రూరల్ డ్రైనేజీస్ అనుసంధానం జరగాలని, ఎప్పటికప్పుడు పుడికలు తీసేలా ఉండాలని అధికారులను సూచించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ జనసేన-టిడిపి-బిజెపి నాయకులు, వీరమహిళలు మరియు జనసైనికులు పాల్గొన్నారు.

## ప్రధాన కార్యదర్శి నాగబాబుని మర్యాద పూర్వకంగా కలిసిన యల్లటూరు



శతఘ్ని న్యూస్: మంగళగిరి జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో జనసేన పార్టీ పొలిటికల్ సభ్యులు మరియు పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగబాబుని శనివారం జనసేన పార్టీ రాజంపేట పార్లమెంట్ ఇంఛార్జ్ యల్లటూరు శ్రీనివాస రాజు మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా రాజంపేట నియోజకవర్గ స్థాయిలో పార్టీని ఇంకా బలోపేతం చేయడానికి కృషి చేయాలని గ్రామ గ్రామాన మరింత విస్తరింప చేయాలని నాగబాబు తెలిపారు. ఇరువురు సుధీర్ఘంగా చర్చించడం జరిగింది.

## క్రియాశీలక సభ్యత్వ ప్రచార రథం




శతఘ్ని న్యూస్: కడప జిల్లా, జనసేన పార్టీ నాలుగో విడత క్రియాశీలక సభ్యత్వ నమోదు మహా యజ్ఞం కార్యక్రమం జనసేన నాయకులు మాల శివ మరియు జీవీ రమణ ఆధ్వర్యంలో ముఖ్యఅతిథిగా ప్రచార రథాన్ని జనసేన పార్టీ ఉమ్మడి కడప జిల్లా కోఆర్డినేటర్ మరియు కడప అసెంబ్లీ ఇంచార్జ్ సుంకర శ్రీనివాస్ ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నగర కమిటీ అధ్యక్షుడు బోరెడి నాగేంద్ర, నగర కమిటీ ఉపాధ్యక్షుడు భరత్ కుమార్, జనసేన నాయకులు కోనేటి హరి రాయల్, పొలిటికల్ సెక్రటరీ ఫ్రాన్సిస్ మరియు అలీ పాల్గొన్నారు.

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

ఆదివారం, 21 జూలై 2024







# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

ఆదివారం, 21 జూలై 2024










## అందరికీ ఆత్మీయ కృతజ్ఞతలు - ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు

శతఘ్ని న్యూస్: తిరుపతిలో కూటమి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు భారీ మెజారిటీతో గెలిచిన సందర్భంగా శనివారం 5, 6, 7, 8, 9 వార్డ్ ల క్లస్టర్ ఇన్చార్జిలు, వార్డు అధ్యక్షులు, కూటమి ముఖ్య నేతలు కార్యకర్తలతో ఎమ్మెల్యే ఆత్మీయ కృతజ్ఞత సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తిరుపతిలో తనను భారీ మెజారిటీతో గెలిపించిన కూటమి నేతలకు, కార్యకర్తలకు, స్థానిక ప్రజలకు ప్రతి ఒక్కరికి పేరు పేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సమావేశంలో సంబంధిత క్లస్టర్ ఇన్చార్జిలు, వార్డు అధ్యక్షులు, కూటమి ముఖ్య నేతలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## కోనసీమ జిల్లా ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసిన నాయకులు



శతఘ్ని న్యూస్: డా.బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన కృష్ణరావుని ఆంధ్రప్రదేశ్ లారీ ఓనర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా లారీ ఓనర్స్ అసోసియేషన్ ప్రధానకార్యదర్శి వాకపల్లి స్వామినాయుడు, ది సెంట్రల్ డెల్టా లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు అమలాపురం నల్లా రాంబాబు, సెక్రటరీ కురస బాబులు, అడబాల గోపాలకృష్ణ, చిట్టూరి రాంబాబు, జనసేన నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేయడం జరిగింది.

## అంగన్వాడి సెంటర్ 1 భవనం కానరాని మరమ్మత్తులు




శతఘ్ని న్యూస్: అల్లూరి జిల్లా పెదబయలు మండలం అంగన్వాడి 1 సెంటర్ లో సుమారు 43 మంది పిల్లలు మరియు 15 మంది ప్రీ స్కూల్ పిల్లలు, 20 మంది గర్భిణీ స్త్రీలు, 15 మంది బాలింతలు ఉన్న ఈ సెంటర్ ఇటీవల కురుస్తున్న వర్షాలకు భవనం పూర్తిగా కారిపోవడం జరుగుతుంది. ప్రతినెలా వస్తువులు ఒకసారి పంపిణీ చేస్తున్నట్లు ఆశ వర్కర్లు తెలిపారు. పౌష్టికాహారం పూర్తిగా అందడం లేదని జనసేన పార్టీ ఉమ్మడి జిల్లా కమిటీ సభ్యులు పి.ప్రశాంత్ కుమార్ ఆవేదన వ్యక్తం చేసారు. పెదబయలు మండలంలో ఇటువంటి సెంటర్ లు చాలా ఉన్నాయి. ఇటువంటి పరిస్థితిలో సెంటర్ లో పిల్లలను నెలకు వచ్చే బియ్యం, పప్పులు, గుడ్లు. చక్కిళ్ళు సరిగ్గా అందడం లేదని తెలిపారు.

## జనసేన క్రియాశీలక సభ్యత్వంపై అవగాహనా కార్యక్రమం



శతఘ్ని న్యూస్: పాల్వంచ, స్థానిక పాల్వంచ మార్కెట్ ఏరియా నందు పూర్ణా టీ స్టాల్ ఎదురుగా జనసేన క్రియాశీలక సభ్యత్వంపై జనసేన పార్టీ మండల అధ్యక్షులు దేవా గౌడ్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనసేనకు కార్యకర్తలే బలమని, వారి బాగోగులే ముఖ్యమనే లక్ష్యంతో పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సభ్యత్వం తీసుకున్న ఏ కార్యకర్తకైనా ప్రమాదం సంభవించి గాయాలపాలైతే ఇంటి అవసరాల నిమిత్తం రూ.50,000, మృతి చెందితే వారి కుటుంబ సభ్యులకు ఐదు లక్షల బీమా చెక్కును అందజేస్తున్నారని వివరించారు. దేశంలో మరే పార్టీ కార్యకర్తల గురించి ఈ విధంగా ఆలోచన చేయలేదని, అది ఒక్క జనసేన కార్యకర్తకు కలిగిన అదృష్టమని వివరించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు టౌన్ ప్రెసిడెంట్ బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులు పిల్లల పట్ల గౌరవంతో మెలగాలి..!



శతఘ్ని న్యూస్: సాలూరు, పిల్లలతో గౌరవంగా నడుచుకోవాలని ఉపాధ్యాయులకు ప్రాంతీయ ఉపసంచారకులు బి.విజయ భాస్కర్ సూచించారు. శనివారం సాలూరు పట్టణం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మూడు మండలాల ఉపాధ్యాయులతో టీచ్ టూల్ అవగాహన కార్యక్రమాన్ని డిప్యూటీ డిఇఓ మరియు కోర్సు డైరెక్టర్ బి.రాజకుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ప్రాంతీయ సంచారకులు బి.విజయభాస్కర్ సందర్శించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రతి ఉపాధ్యాయులు పిల్లలను తిట్టడం గాని, కొట్టడం గాని చేయరాదు అన్నారు. వారి పట్ల గౌరవంతో మెలిగి విద్యను బోధించాలి అని సూచించారు. అంతేకాకుండా వెనుకబడిన పిల్లలను పట్ల శ్రద్ధ చూపించాలి. చులకన భావంతో ఉండరాదు. వారితో బాధ్యతగా ఉండాలి అని తెలియజేశారు. ఎందుకంటే ప్రతి ఒక్కరిలో ఏదో ఒక సామర్థ్యం దాగి ఉంటుంది. దానిని వెలుగులోకి తీసుకొచ్చే బాధ్యత ఉపాధ్యాయులైనటువంటి మనపై ఉందని వాటిని ప్రతి ఒక్కరూ గుర్తు పెట్టుకొని వారికి విద్యను బోధించాలి గాని, కొట్టడం తిట్టడం అనేది పరిష్కారం కాదు అని క్లుప్తంగా అవగాహన చేశారు. 19 నుంచి 27వ తేదీ వరకు ఉపాధ్యాయులకు అవగాహన తరగతులు నిర్వహిస్తున్నామని తెలియజేశారు. ఈ రోజు కార్యక్రమంలో డీఈవో జి. పగడాలమ్మ సందర్శించి వారి అమూల్యమైన సందేశాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో మూడు మండల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు హాజరయ్యారు.

## పవన్ కళ్యాణ్ కు కేంద్ర బలగాలతో రక్షణ కల్పించాలి: సోమరౌతు అనురాధ.




శతఘ్ని న్యూస్: భట్టిప్రోలు, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు ప్రమాదం పొంచి ఉందనే కథనం పై జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి సోమరౌతు అనురాధ స్పందించారు. శనివారం ఈ సందర్భంగా ఆమె భట్టిప్రోలు విలేకరులతో మాట్లాడుతూ మా అధినేత పవన్ కళ్యాణ్ దేశ, రాష్ట్ర రాజకీయాల్లో కీలక పాత్ర పోషించారన్నారు. అటువంటి పవన్ కళ్యాణ్ కు విద్రోహ శక్తుల నుంచి ప్రమాదం పొంచి ఉందని కేంద్ర ప్రభుత్వం కేంద్ర బలగాలతో రక్షణ కల్పించాలని ఆమె కోరారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కు రాష్ట్ర ప్రభుత్వం కూడా భద్రత పెంచాలని అనురాధ పేర్కొన్నారు.

# శతఘ్ని న్యూస్

SRI TV

జనగళమే మా గళం

ఆదివారం, 21 జూలై 2024


## కలసి పనిచేద్దాం-ప్రగతి సాగిద్దాం: ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ







శతఘ్ని న్యూస్: రాజనగరం, ప్రజలందరికీ సంక్షేమ పథకాలు, అభివృద్ధి ఫలాలు పారదర్శకంగా అందించేందుకు అధికారులు, నాయకులు కలిసికట్టుగా పనిచేయాలని రాజనగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ పేర్కొన్నారు. శనివారం కోరుకొండ మండల పరిషత్ సర్వసభ్య సమావేశం రాజానగరం నియోజకవర్గం స్పెషల్ ఆఫీసర్ & రుడా సెక్రటరీ సాయిబాబా ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణకి పూర్ణ కుంభంతో వేద పండితుల మంత్రోచ్చారణలతో ఘన స్వాగతం పలికిన అధికారులు, నాయకులు. అనంతరం ఆయా పంచాయతీల సర్పంచులు, అన్ని శాఖల అధికారులతో సమీక్షించారు. పార్టీలకతీతంగా అన్ని పార్టీల వారికి సంక్షేమ పథకాలు అందేలా కృషి చేద్దామన్నారు. పంచాయతీల్లో సమస్యలు, అభివృద్ధి పనుల గురించి చర్చించారు. ప్రజలందరికీ పారదర్శకమైన సేవలందించడం ప్రతీ ఒక్కరికి బాధ్యత అన్నారు. ఈ సందర్భంగా బత్తుల బలరామకృష్ణని అధికారులు గజమాలతో సత్కరించారు. పచ్చదనం పరిరక్షించడంలో ప్రతీ ఒక్కరూ తమవంతు భాద్యతగా చేసుకుని ప్రకృతిని కాపాడాలని తెలిపి కార్యాలయం ప్రాంగణంలో మొక్కను నాటిన బత్తుల. ఇదే విధంగా ప్రతీ ఒక్కరూ కనీసం ఒక్క మొక్క అయినా నాటితే వృక్షసంపద ఎంతో పెరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపిలు, జెడ్పిటిసిలు, ఎంపిటిసిలు, గ్రామ సర్పంచ్ లు, అధికారులు పాల్గొన్నారు.

## కూటమి అభ్యర్థులదే విజయం: బత్తుల

శతఘ్ని న్యూస్: రాజానగరం ఆర్యాపురం కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు పాలకవర్గం ఎన్నికలలో భాగంగా శనివారం రాజానగరం మండలం దివాన్ చెరువు గ్రామం నుండి పోటీచేయుచున్న నీలపాల సూర్యసత్యనారాయణ (పండు), ఎన్.డి.ఏ శ్రేణులతో కలిసి రాజానగరం నియోజకవర్గ శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ దివాన్ చెరువు బ్రాంచ్ వద్ద ఎన్నికలు జరుగుతున్న తీరును పరిశీలించి, ఓటర్ల ప్రజా స్పందన చూస్తుంటే సూర్య సత్యనారాయణ భారీ విజయం సాధిస్తున్నారని ఆశాభావం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో ఎన్.డి.ఏ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఆపన్నహస్తం అందించిన బత్తుల



శతఘ్నిన్యూస్:రాజానగరం,కోరుకొండ (మం) శనివారం రాజానగరం నియోజకవర్గ శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ కోరుకొండ మండలంలో వివిధ పర్యటనల నిమిత్తం పర్యటిస్తున్న సందర్భంలో రోడ్డు ప్రమాదానికి గుర్రై గాయాలపాలైన క్షతగాత్రుడు బొలుసు అశోక్ ను తన కాన్వాయ్ ను ఆపి జనసేన అంబులెన్సు పిలిపించి దగ్గరుండి అశోక్ ను అంబులెన్సు ద్వారా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి డాక్టర్లకు తక్షణమే మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించి మానవత్వం చాటుకోవడం జరిగింది.

## ఘనంగా ఎమ్మెల్యే శ్రీమతి శిరీష దేవి పుట్టినరోజు వేడుకలు



శతఘ్ని న్యూస్: రంపచోడవరం, అడ్డతీగల హెడ్ క్వార్టర్ లో ఎమ్మెల్యే శ్రీమతి శిరీష దేవి పుట్టినరోజు వేడుకలు జనసేన తెలుగుదేశం పార్టీలు అడ్డతీగల మండల నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. కృప అనాధాశ్రమం వృద్ధులు చేతుల మీద కేక్ కటింగ్ చేయడం జరిగింది. అనంతరం అల్లూరి విద్యార్థి నిలయం ఆంధ్ర వనవాసి కళ్యాణ్ ఆశ్రమం 25 మంది విద్యార్థులతో కేక్ కటింగ్ నిర్వహించి బిస్కెట్ ప్యాకెట్స్ బన్ను చాక్లెట్స్ అందరికీ అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ అడ్డతీగల మండలం నాయకులు ఎడ్ల శ్రీనివాస్, అక్కపల్లి పండు, వీరలక్ష్మి, సత్యవతి, బాండ్ల ప్రభాకర్, మిత్తివాడ సూర్రావు, గోపి అడ్డతీగల మండలం జనసేన పార్టీ నాయకులు కుప్పాల జయరాం, పొడుగు సాయి, బాబి, కట్టా ప్రసాద్, సత్యనారాయణ మరియు తదితరులు పాల్గొన్నారు.

## వరద ముంపుకు గుర్రైన శ్రీరంగపట్నం గ్రామంలో పర్యటించిన బత్తుల వెంకటలక్ష్మి





శతఘ్ని న్యూస్: రాజానగరం, భారీ వర్షాల కారణంగా రాజానగరం నియోజకవర్గం కోరుకొండ మండలం శ్రీరంగపట్నం గ్రామంలో కాలువ పొంగడం వలన గ్రామంలోకి భారీగా చేరిన వరద నీరు. వరద ఉధృతికి గ్రామంలో పలు ఇళ్ళు, ఇంటి గోడలు, పూరి గుడిసెలు నీట మునిగిన విషయం తెలుసుకున్న జనసేన పార్టీ నా సేన కోసం నా వంతు కమిటీ కో-ఆర్డినేటర్ శ్రీమతి బత్తుల వెంకటలక్ష్మి వెంటనే బయలుదేరి శ్రీరంగపట్నం గ్రామం చేరుకొని అక్కడి పరిస్థితులను సమీక్షించారు. గ్రామంలో మోకాళ్ళ లోతు నీరు ఉన్నా కూడా ప్రజల కష్టాలను తెలుసుకునేందుకు ప్రతీ వీధి తిరుగుతూ అక్కడి ప్రజలతో మాట్లాడి సంబందిత అధికారులతో పరిస్థితిని సమీక్షించి సాధారణ స్థితి చక్కబడే వరకు వరద బాధితులకు అన్ని విధాల అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎన్.డి.ఏ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అల్లు గణేష్ కు జనసేన నాయకుల పరామర్శ

శతఘ్ని న్యూస్: అమలాపురం, రోడ్డు ప్రమాదంలో మరణించిన మొగాళ్ళమూరు జనసైనికుడు అల్లు గణేష్ మణికంఠ తండ్రి అల్లు ఏసుబాబుని, అల్లు సత్తిబాబుని పరామర్శించిన జనసేన నాయకులు, కొత్తపేట జనసేన పార్టీ ఇంచార్జి బండారు శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు శిరిగినీడి వెంకటేశ్వరావు, అమలాపురం జనసేన పార్లమెంటరీ ఇంచార్జ్ నల్లా శ్రీధర్, అమలాపురం రూరల్ మండల అధ్యక్షుడు లింగోలు పండు, పిండి రాజా, సంయుక్త కార్యదర్శి చిక్కం భీముడు, ఉప్పలగుప్తం మండల జనసేన సీనియర్ నాయకులు ఆకులు సూర్యనారాయణ మూర్తి, ఆకుల బుజ్జి, నిమ్మకాయల మను, ఇసుకపట్ల రఘుబాబు, చిక్కాల సతీష్, అయితాబత్తుల ఉమామహేశ్వరావు, యేడిద శ్రీను, పోలిశెట్టి బాబులు, అమలాపురం టౌన్ పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఆర్.డి.ఎస్ ప్రసాద్, కంకిపాటి గోపి, కటికిరెడ్డి బాబీ, రొక్కల నాగేశ్వరావు, కడియం సందీప్, బట్టు పండు, నల్లా వెంకటేశ్వరావు, నిమ్మకాయలు రాజేష్, సత్తి చిన్న, చాట్ల మంగతాయారు, గుర్రం కృష్ణ, జనసేన నాయకులు కార్యకర్తలు అల్లు గణేష్ మణికంఠకి శ్రద్ధాంజలి ఘటించారు.



SRI TV
# శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

ఆదివారం, 21 జూలై 2024

## భయబ్రాంతులకు గురికాకండి - ప్రభుత్వం అండగా ఉంటుంది




శతఘ్ని న్యూస్: ఏలూరు జిల్లా, పోలవరం నియోజకవర్గం, వెళ్ళేరుపాడు మండలంలో పెద్ద వాగు కట్ట తెగడంతో వరద ముంపుకు గురైన గ్రామాలకు అండగా సహాయం నిమిత్తం మేమున్నాం అంటూ కదిలిన ప్రభుత్వ యంత్రాంగం మరియు జనసేన 7 మండలాల అధ్యక్షులు ఎన్.డి.ఏ కూటమి నాయకులు. గత మూడు రోజులగా భారీగా కురుస్తున్న వర్షానికి అతలాకుతలం అయిన వెళ్ళేరుపాడు మండల ప్రజలకు వారి పరిస్థితుల దృష్ట్యా వారికి అండగా నిలుస్తున్నారు. వరద ముంపు ప్రాంతాలలో ఆంధ్రప్రదేశ్ హౌసింగ్ మంత్రివర్యులు కొలుసు పార్థసారధి, పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు, ఎమ్మెల్యేలు చింతమనేని ప్రభాకర్, సొంగ రోషన్, జాయింట్ కలెక్టర్, ఐటీడిఏ పి.ఓ మరియు అధికారులు పర్యటించి పరిస్థిలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు మాట్లాడుతూ పరిస్థితులు చాలా దారుణం ఉన్నాయి వారికి త్రాగు నీరు – ముడుపుటాల భోజనం తప్పనిసరిగా అందించాలి, అలాగే హెల్త్ పరమైన సహాయం అందించాలి, అలాగే పూర్తిగా ఇల్లు నష్టపోయిన వారి రిపోర్ట్ రెడీ చెయాలనీ, మేము వారికి ప్రభుత్వం నుండి అందాల్సిన సహాయం చేస్తాము అని తెలిపారు. ఎవరూ భయబ్రాంతులకు గురికాకండి ప్రభుత్వం ఎప్పుడు మీకు తోడు ఉంటుంది అని భరోసా ఇచ్చారు.

★ మేము సైతం అంటూ కూటమి నాయకులు

వరద బాధితులకు మేము సైతం అంటూ పోలవరం నియోజకవర్గం 7 మండలాల జనసేన అధ్యక్షులు, ఎన్.డి.ఏ కూటమి నాయకులు, కార్యకర్తలు సొంత ఖర్చులతో భోజనాలు – బిస్కట్ పాకెట్స్, త్రాగునీరు అందించడం జరుగుతుంది.

## చౌకధర విక్రయ కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే చిర్రి బాలరాజు

శతఘ్ని న్యూస్: పోలవరం నియోజకవర్గం, కొయ్యలగూడెంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆదేశానుసారం చౌక ధరకు బియ్యం, కందిపప్పు విక్రయ కేంద్రంను శనివారం పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ప్రారంభించడం జరిగింది. క్వాలిటీ మెయింటెయిన్ చెయ్యాలని మర్చెంట్స్ ను ఎమ్మెల్యే చిర్రి బాలరాజు కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన మండల అధ్యక్షులు తోట రవి, టౌన్ నాయకులు, కూటమి నాయకులు, రైస్ మిల్-రైస్ మర్చెంట్స్, కిరాణా మర్చెంట్స్ పాల్గొన్నారు.



## ప్రభుత్వాసుపత్రిని ఆకస్మిక తనిఖీ చేసిన చిర్రి బాలరాజు



శతఘ్ని న్యూస్: పోలవరం, కొయ్యలగూడెం మండల కేంద్రంలో గవర్నమెంట్ హాస్పిటల్ ని ఎమ్మెల్యే చిర్రి బాలరాజు శనివారం ఆకస్మిక తనిఖీ చేసారు. ఆకస్మిక తనిఖీతో కంగుతిన్న వైద్య సిబ్బంది. తనిఖీలో భాగంగా రికార్డ్స్, పరిసరాలను, ల్యాబ్ లను, మెడికల్ కిట్స్ ను పరిశీలించిన ఎమ్మెల్యే చిర్రి బాలరాజు. చాలా బాద్యతారాహిత్యంగా ఉన్నారు, ఒపీ రికార్డ్స్ సరిగా లేవు, ప్రాథమిక చికిత్స కూడా సరిగా లేవని మరొకసారి ఇది పునరావృతం అయితే మీరు అంతా ఇంటికే పరిమితం అవుతారు జాగ్రత్త అని హెచ్చరించారు. పై ఉన్నత వైద్య అధికారితో ఫోన్లో మాట్లాడి దీనిపై యాక్షన్ తీసుకోకపోతే నేను రంగంలో దిగాల్సి ఉంటుంది అని హెచ్చరించారు. ఈ తనిఖీలో జనసేన మండల అధ్యక్షులు తోట రవి, టౌన్ నాయకులు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అల్లు గణేష్ కు జనసేన నాయకుల పరామర్శ





శతఘ్ని న్యూస్: అమలాపురం, ప్రమాదవశాత్తు గాయపడిన క్రియాశీలక సభ్యులు అయిన అమలాపురం రూరల్ మండలం జనుపల్లి గ్రామానికి చెందిన గునిశెట్టి వరప్రసాద్ రూపాయలు 19,000/-, చిందాడగరువు గ్రామానికి చెందిన మండేల సూర్యప్రకాశరావు రూపాయలు 30,000/-, పేరూరు పంచాయతీ తోట్లపాలెంకు చెందిన దొంగా వీర సాయికుమార్ రూపాయలు 25,013/- ఇన్స్యూరెన్స్ చెక్కులను జనసేన పార్టీ కొత్తపేట ఇంచార్జ్ బండారు శ్రీనివాస్ ఆధ్వర్యంలో అమలాపురం నియోజకవర్గ పార్లమెంట్ గౌరవ అధ్యక్షులు నల్లా శ్రీధర్, మాజీ మున్సిపల్ చైర్మన్ యాళ్ళ సతీష్, రూరల్ అధ్యక్షులు లింగోలు పండు, జనసేన డాక్టర్ సెల్ కార్యదర్శి డా.నాగమానస, తూర్పుగోదావరి జిల్లా ఉపాధ్యక్షులు శిరిగినీడి వెంకటేశ్వరరావు, ఉప్పలగుప్తం సీనియర్ నాయకులు ఆకుల బుజ్జి, సంయుక్త కార్యదర్శి చిక్కం భీముడు, నిమ్మకాయల మను, చిక్కాల సతీష్, నాగిరెడ్డి రాంబాబు, ఇసుకబట్ల రఘుబాబు, అయితాబత్తుల ఉమామహేశ్వరరావు, అమలాపురం మున్సిపల్ ప్రతిపక్ష నేత యేడిద శ్రీను, ఎంపిటిసి సభ్యులు చిన్ని, మోటూరి వెంకటేశ్వరరావు, కౌన్సిలర్స్ పడాల నానాజీ, తిక్కా ప్రసాద్, పిండి రాజా, ఆర్.డి.ఎస్ ప్రసాద్, సత్తి చిన్నా, వాకపల్లి వెంకటేశ్వరరావు, బట్టు పండు, మొయిల శివ, మట్టపర్తి జగదీష్, వీర మహిళలు తిక్కా సరస్వతి, చాట్ల మంగతాయారు, మోటూరి లక్ష్మీ దుర్గా, కర్రి లక్ష్మి మరియు జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.


## అమలాపురం నియోజకవర్గానికి ఇంచార్జిని నియమించండి

శతఘ్ని న్యూస్: కోనసీమ జిల్లా, అమలాపురం నియోజకవర్గంలోని ప్రమాదాలకు గురైన జనసైనికులకు భీమా చెక్కులను కొత్తపేట జనసేన పార్టీ ఇంచార్జ్ బండారు శ్రీనివాసరావు పార్టీ శ్రేణులతో కలసి శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అమలాపురం నియోజకవర్గానికి జనసేన ఇంచార్జ్ లేకపోవడం వల్ల కార్యక్రమాలలో ఇబ్బందులు ఎదుర్కొనవలసి వస్తుందని పార్టీ అధ్యక్షులు, నాయకులతో చర్చించి సత్వరమే సమస్యను పరిష్కరించాలని జనసేన నాయకులు విన్నవించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ జనసేన పార్టీ కొత్తపేట ఇంచార్జ్ బండారు శ్రీనివాస్ ఆధ్వర్యంలో అమలాపురం నియోజకవర్గ పార్లమెంట్ గౌరవ అధ్యక్షులు నల్లా శ్రీధర్, మాజీ మున్సిపల్ చైర్మన్ యాళ్ళ సతీష్, రూరల్ అధ్యక్షులు లింగోలు పండు, జనసేన డాక్టర్ సెల్ కార్యదర్శి డా.నాగమానస, తూర్పుగోదావరి జిల్లా ఉపాధ్యక్షులు శిరిగినీడి వెంకటేశ్వరరావు, సుధా చిన్న, ఉప్పలగుప్తం సీనియర్ నాయకులు ఆకుల బుజ్జి, సంయుక్త కార్యదర్శి చిక్కం భీముడు, నిమ్మకాయల మను, ఇసుకబట్ల రఘుబాబు, అయితాబత్తుల ఉమామహేశ్వరరావు, అమలాపురం మున్సిపల్ ప్రతిపక్ష నేత యేడిద శ్రీను, ఎంపిటిసి సభ్యులు చిన్ని, మోటూరి వెంకటేశ్వరరావు, కౌన్సిలర్స్ పడాల నానాజీ, తిక్కా ప్రసాద్, పిండి రాజా, ఆర్.డి.ఎస్ ప్రసాద్, సత్తి చిన్నా, వాకపల్లి వెంకటేశ్వరరావు, బట్టు పండు, మొయిల శివ, మట్టపర్తి జగదీష్, వీర మహిళలు తిక్కా సరస్వతి, చాట్ల మంగతాయారు, మోటూరి లక్ష్మీ దుర్గా, కర్రి లక్ష్మి మరియు జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

ఆదివారం, 21 జూలై 2024





# మజ్జిగ చలివేంద్రం, ఉచిత ఆటో సర్వీసులను ప్రారంభించిన అతికారి దినేష్



శతఘ్ని న్యూస్: రాజంపేట, నందలూరు శ్రీ సౌమ్యనాథ స్వామి కళ్యాణ మహోత్సవం సందర్భంగా వచ్చే వేలాదిమంది భక్తులకు నందలూరు మండల జనసేన నాయకులు కొట్టే శ్రీహరి తనతోటి జనసేన ఎన్నారైల మద్దతుతో నందలూరు మండల జనసైనికుల ఆధ్వర్యంలో భారిగా ఎత్తున మజ్జిగ చలివేంద్రం, ఉచిత ఆటో సర్వీసు సౌకర్యం కోసం పెద్ద ఎత్తున ఆటోలను ఏర్పాటు చేసారు. మజ్జిగ చలివేంద్రంను, ఆటో సర్వీసును రాజంపేట జనసేన పార్టీ సమన్వయ బాద్యులు అతికారి దినేష్ ప్రారంభించారు. ఆనంతరం సౌమ్యనాథ స్వామిని దర్శించి అతికారి దినేష్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇందులో భాగంగా ఆయనను ఆలయ మర్యాదలతో సత్కరించారు. ఈ సందర్భంగా అతికారి దినేష్ మాట్లడుతు రాయలసీమలోని ప్రముఖ పుణ్యక్షేత్రం అయిన శ్రీ సౌమ్యనాథ స్వామి కళ్యాణ మహోత్సవం సందర్భంగా వచ్చే వేలాది మంది భక్తులకు నందలూరు మండల జనసేన ఎన్నారైలు మా ఆధ్యక్షులు పవన్ కళ్యాణ్ ని స్ఫూర్తిగా తీసుకొని గత 4 సంవత్సరాలుగ మజ్జిగ చలివేంద్రం, ఉచిత రవాణ సౌకర్యం కల్పిస్తున్నారు. అలాగే ఈ సంవత్సరం కూడ భారీ ఎత్తున చలివేంద్రం, ఉచిత ఆటో సర్వీసు ఏర్పాటు చెయ్యడం జరీంది. ప్రతి సంవత్సరం దీనిని ముందుండి నడిపిస్తున్న నందలూరు మండల జనసేన నాయకుడు కొట్టే శ్రీహరికి అభినందనలు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు తోట కేదార్ నాథ్, జనసేన నాయకులు గుగ్గిళ్ళ నాగర్జున, ఉల్లి ఉంపేద్ర, కొట్టే హరిష్, మంకు వేంకటేశ్, నరసింహా చెర్రి, మస్తాన్ రాయల్, కొట్టే హరి బ్రదర్స్, డాల, వినయ్, అరుణ, మల్లి జనసైనికులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## ప్రమాదభీమా చెక్కు అందజేసిన వబ్బిన సత్యనారాయణ

శతఘ్ని న్యూస్: శృంగవరపుకోట నియోజకవర్గం, కొత్తవలస మండలం, కొత్త సంకరపాలెం గ్రామం క్రియాశీల కార్యకర్త లంక వెంకట నరేష్ కి గత జనవరిలో బైక్ యాక్సిడెంట్ జరిగింది. క్రియాశీల సభ్యత్వం చేయించుకున్నఅందువల్ల శనివారం శృంగవరపుకోట నియోజకవర్గ ఇంచార్జ్ వబ్బిన సత్యనారాయణ చేతుల మీదుగా తనకి రూపాయలు 25000/- చెక్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల టౌన్ అధ్యక్షులు గాలి అప్పారావు ఉపాధ్యక్షులు అఒతకాపల్లి లక్ష్మణరావు, ప్రధాన కార్యదర్శి బంధం సత్యనారాయణ, రామదాస్ కాశీ, కొత్తవలస మండలం నాయకులు పిల్లా రామదుర్గ, మల్లువలస శ్రీను, బోర శ్రీను, జిన్నాల శ్రీను, కోటి, కొత్తసుంకరపాలెం జనసైనికులు భాస్కర్ వెంకటేష్ హర్ష శేఖర్ శ్రవణ్ మహేష్ పవన్ భాను అశోక్ జగదీశ్ బాబీ రాకేష్ సాగర్ శంకర్ కౌషిక్ శ్రవణ్ సాయి తేజ తేజు తరుణ్ గ్రామ పెద్దలు తదితరులు పాల్గొనారు.



## మహేందర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన రాయపూడి



శతఘ్ని న్యూస్: మంగళగిరి జనసేన పార్టీ ఆఫీసు నందు జనసేన పార్టీ ఉపాధ్యక్షులు మహేందర్ రెడ్డి మరియు జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి మండలి రాజేష్ లను ఉమ్మడి కృష్ణా జిల్లా జనసేన పార్టీ అధికార ప్రతినిధి రాయపూడి వేణుగోపాల్ రావు శనివారం మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా అవనిగడ్డ నియోజకవర్గంలోని జనసేన పార్టీ బలోపేతానికి సంబందించిన పలు విషయాలు అయన దృష్టిలో పెట్టడం జరిగింది. ఆయన స్పందించి నియోజకవర్గ జనసేన పార్టీ బలోపేతానికి సంబంధించిన విషయాలు జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకు వెళ్తానని హామీ ఇవ్వడం జరిగింది.

## గురు పౌర్ణమి సందర్భంగా అన్నదాన కార్యక్రమానికి తన వంతు సహాయం: జనసేన తోట ఓబులేసు



శతఘ్ని న్యూస్: సింగనమల, గురు పౌర్ణమి సందర్భంగా అనంతపురం నగరంలోని వేణుగోపాల్ నగర్ నందు గల శ్రీ షిరిడిసాయిబాబా ఆలయంలో జరుగు అన్నదాన కార్యక్రమానికి తన వంతు సహాయంగా రైస్ ప్యాకెట్స్ ను ఆలయ కమిటీ సిబ్బందికి జనసేన పార్టీ సింగనమల మండల అధ్యక్షులు తోట ఓబులేసు అందజేయడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ స్ఫూర్తిలో భాగంగా గత మూడు సంవత్సరాలుగా ఆలయంలో జరుగు అన్నదాన కార్యక్రమానికి తన వంతు సహాయం చేస్తున్నానని తెలిపారు. అలాగే సాయిబాబా శుభాశీస్సులు తమపై మరియు ప్రజలందరిపై కలగాలని కోరుకుంటున్నాను అని తెలియజేశారు.

## జగన్ ఉనికి కాపాడుకోవడానికే శవరాజకీయాలు: పెంటేల బాలాజి



శతఘ్ని న్యూస్: చిలకలూరిపేట, వ్యక్తిగత కక్షతో జరిగిన హత్యకు రాజకీయ రంగు పులమడం, దాన్ని వివాదం చేసి లబ్దిపొందాలను కోవడం సరికాదని జనసేన పార్టీ సెంట్రెల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి చెప్పారు. శనివారం ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో బాలాజి మాట్లాడుతూ సంఘ విద్రోహ శక్తులపై కూటమి ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుందని, నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని ప్రభుత్వం స్పష్టం చేసిందని గుర్తు చేశారు. తన ఐదేళ్ల పాలనలో జరిగిన అరాచకాలపై మాజీ సీఎం జగన్ ఆత్మపరిశీలన చేసుకోవాలని, ప్రతి విషయాన్ని రాజకీయం చేయడం వల్ల వైసీపీకి ఒరిగే ప్రయోజనాలు ఏమి ఉండవన్నారు.

★ ఉనికి కాపాడుకునేందుకే శవరాజకీయాలు

గత ఐదేళ్లలో 22 మంది ఎంపీలున్నా రాష్ట్ర ప్రయోజనాల కోసం ఒక్కసారైనా ఢిల్లీలో ధర్నా చేయని జగన్ ఇప్పుడు ధర్నా చేస్తామని చెప్పడం హాస్యస్పదంగా ఉందని బాలాజి మండిపడ్డారు. పరామర్శకు వెళ్లిన మాజీ ముఖ్యమంత్రి ఏపీలో రాష్ట్రపతి పాలన కోరడం, అసెంబ్లీలో గవర్నర్ ప్రసంగం అడ్డుకుంటామనడం చెప్పడం సిగ్గుచేటన్నారు. మాజీ ముఖ్యమంత్రి జగన్ తన ఉనికి కాపాడుకోవడానికే శవరాజకీయాలు చేస్తున్నారని ఆరోపించారు. వైసీపీ పాలనలోనే ముస్లిం సోదరులపై ఎక్కువగా హత్యలు జరిగాయని, నంద్యాలలో అబ్దుల్ సలాం అనే వ్యక్తి కుటుంబ సమేతంగా ఆత్మహత్య చేసుకున్నారని గుర్తు చేశారు. కోవిడ్ సమయంలో ఆక్సిజన్ కొరత ఉందని డాక్టర్ సుధాకర్ ప్రశ్నిస్తే ఆయన్ను తీవ్రంగా వేధించిన సంఘటన, దళితుడిని చంపి డోర్ డెలివరి చేసిన ఎమ్మెల్సీ అనంతబాబు విషయం గుర్తు లేదా అని ప్రశ్నించారు. జగన్ ఎన్నికల్లో ఓడిపోయన తర్వాత శాంతి భద్రతల అంశం గుర్తుకు వచ్చిందా..? అని ప్రశ్నించారు. రాష్ట్రంలో ఐదేళ్లు దాడులు, హత్యలతో ప్రజలను భయ బ్రాంతులకు గురిచేసింది నిజం కాదా అని నిలదీశారు.

## అధికారులు అప్రమత్తంగా ఉండాలని మంత్రి గుమ్మిడి సంధ్యారాణి ఆదేశం



శతఘ్ని న్యూస్: సాలూరు, భారీ వర్షాలు కురుస్తున్నాయి ప్రజలు అధికారులు అప్రమత్తంగా ఉండాలని మంత్రి గుమ్మిడి సంధ్యారాణి హెచ్చరించారు. పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు జిల్లాలో ఎడతెరిపి లేని భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది అని స్త్రీ శిశు సంక్షేమం మరియు గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సంధ్యారాణి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు పూరిపాకలు, పాత భవనాలు శిథిల అవస్థకు వచ్చిన వాటి దగ్గర అప్రమత్తంగా ఉండాలని అన్నారు. అలాగే పిల్లలు చెట్ల కింద ఆడుకోవడం లాంటివి చేయకుండా చూడాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందని చెప్పారు.కాబట్టి అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలి. భారీ వర్షాల కారణంగా పలు ప్రాంతాల్లో కొండ వాగులు, గెడ్డలు పొంగి ప్రవహిస్తున్నాయి. గెడ్డలు, వాగుల ప్రవాహ ఉద్ధృతి దృష్ట్యా ప్రజలు కూడా జాగ్రత్తగా ఉండాలి. పిల్లలను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం పాఠశాలలకు శెలవు ప్రకటించిందని అన్నారు. వారి పట్ల బయటకు వెళ్లకుండా తల్లిదండ్రులు శ్రద్ధ వహించాలి. అత్యవసర పరిస్థితుల్లో తప్ప స్థానికులు గెడ్డలు, వాగులు దాటకండి అని సూచించారు. మత్యకారులు వేటకు వెళ్లకుండా హెచ్చరిక జారీ చేసాం. భారీ వర్షాల నేపధ్యంలో శిథిల భవనాలలో ఉండొద్దు. ప్రాణహాని కలగకుండా ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని ప్రజలు నాయకులకు అధికారులకు సహకరించాలని కోరారు.


# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

ఆదివారం, 21 జూలై 2024








## ప్రమాదభీమా చెక్కును అందజేసిన రెడ్డి అప్పలనాయుడు

శతఘ్ని న్యూస్: ఏలూరులో, శనివారం స్థానిక పార్టీ కార్యాలయంలో రెడ్డి అప్పలనాయుడు గారి చేతులమీదుగా రోడ్డు ప్రమాదంలో ప్రమాదవశాత్తు గాయపడిన బూర్ల భాస్కర్ అనే క్రియాశీలక సభ్యుడికీ తూపాయలు 22,700/- చెక్కును జనసేన పార్టీ ద్వారా అందజేశారు. ఈ సందర్భంగా రెడ్డి అప్పలనాయుడు మాట్లాడుతూ క్రియాశీలక సభ్యత్వం తీసుకున్న కార్యకర్తలకు నాయకులకు సభ్యత్వం తీసుకున్న వారికి ఏదైనా అనుకోకుండా ప్రమాదం జరిగినప్పుడు, ప్రమాదం జరిగిన తీవ్రతను బట్టి 20 వేల నుండి యాభై వేల రూపాయల వరకు భీమా వర్తిస్తుందని, దురదృష్టవశాత్తు ఆ సభ్యులు అనుకోకుండా మరణిస్తే ఆ కుటుంబానికి అండగా నిలిచేందుకు పార్టీ నుండి 5 లక్షల రూపాయలు అందజేయడం జరుగుతుందన్నారు. ఆ కుటుంబానికి భరోసాగా కార్యకర్తను ఆదుకునే లక్ష్యంతో పవన్ కళ్యాణ్ దీన్ని ప్రవేశపెట్టారని, ఏలూరులో బూర్ల భాస్కర్ అనే క్రియాశీలక కార్యకర్తకి డిసెంబర్ 2023న బైక్ ప్రమాదం జరిగిందని, చేతి మణికట్టుకు ఫ్రాక్చర్ అయిందనీ దీనికి పార్టీ 22 వేల 700 రూపాయలు అందజేశారని, శనివారం మంగళగిరి పార్టీ కార్యాలయం నుంచి పంపించగా ఆయనకు అందజేస్తున్నామన్నారు. అలాగే ఏలూరులో తేటకాయల దుర్గా బాలాజీ ప్రమాదంలో మరణించడం జరిగిందన్నారు. ఆదివారం మంగళగిరి పార్టీ కార్యాలయంలో నాగబాబు చేతులమీదుగా ఆ కుటుంబానికి ఐదు లక్షల చెక్కును అందజేస్తారన్నారు. ఈ యొక్క పాలసీ అనేది మన భవిష్యత్తుకు భద్రతగా నిలుస్తుందని, అన్ని పార్టీలు వాళ్ళ వాళ్ళ కార్యకర్తలను వాడుకుంటున్నారని జనసేన పార్టీ మాత్రమే కార్యకర్తల కుటుంబానికి అండగా నిలుస్తుందని, ప్రతి సంవత్సరం పార్టీ క్రియాశీలక సభ్యత్వం 500 రూపాయలు చెల్లించి క్రియాశీలక సభ్యుడిగా జాయిన్ అవ్వాలని సూచించారు. క్రియాశీలక సభ్యత్వం చేయించుకున్న సభ్యులకు జనసేన పార్టీ అనేది ఒక సైన్యంలా ఉపయోగ పడుతుందన్నారు. అందుకని ప్రతి ఒక్కరూ క్రియాశీలక సభ్యత్వంలో భాగస్వాములు కావాలని, ఈనెల 18 నుండి 28వ తేదీ వరకు ఈ సభ్యత్వం కొనసాగుతుందని, అందరూ 500 చెల్లించి ఈ క్రియా శీలక సభ్యత్వంలో సభ్యులుగా భాగస్వాములు కావాలని ఏలూరు నియోజకవర్గ ప్రజానీకానికి పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, వీర మహిళలకు విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా సంయుక్త కార్యదర్శి ఓబిశెట్టి శ్రావణ్ కుమార్ గుప్తా, నగర అధ్యక్షులు నగి రెడ్డి కాశి నరేష్, మండల అధ్యక్షులు వీరంకి పండు, ప్రధాన కార్యదర్శి సరిది రాజేష్, కార్యదర్శి ధర్మేంద్ర, నాయకులు రెడ్డి గౌరీ శంకర్, నూకల సాయి, వేముల బాలు, గుదే రాంబాబు, గుదే నాగమణి, ఆదుర్తి శ్రీనివాస నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడుకు ఘనస్వాగతం



శతఘ్ని న్యూస్: ఇఛ్ఛాపురం పట్టణానికి వచ్చి వివిధ శాఖలతో పలు కార్యక్రమాల్లో పాల్గొన్న కేంద్ర విమానయాన శాఖ మంత్రి వర్యులు కింజరాపు రామ్మోహన్ నాయుడు మరియు శాసనసభ్యులు డాక్టర్ బెందాళం అశోక్ బాబులకు తెలుగుదేశం పార్టీ నాయకులు ఘన స్వాగతం పలికారు. ఆ సందర్భంలో కూటమి సభ్యులతో బల్లిపుట్టుగ గ్రామ టీడీపీ పార్టీ ప్రధాన నాయకులు బార్ల చిన్నబాబు, పాండు దళాయి, అశోక్ బిసాయి, సామాజిక కార్యకర్త గోపి బిసాయి, శ్రీకాంత్ దళయి కార్యకర్తలు పాల్గొన్నారు.

## బారా షాహీద్ దర్గాలో జనసేన నాయకులు



శతఘ్ని న్యూస్: నెల్లూరు, సంకల్ప దీక్షతో సాగుతున్న అధ్యక్షులు పవన్ కళ్యాణ్ సీఎం కావాలని గత నాలుగు సంవత్సరాల నుంచి బారాషాద్ దర్గాలో రొట్టెలు అందుకోవటం జరిగింది. అందరి దేవుళ్ళ దీవెనలతో పాటు ప్రకృతి కూడా మాకు సహకరించి మా అధ్యక్షులు డిప్యూటీ సీఎం అయ్యారు. 12 మంది అమరవీరులను తమకోర్కెలు తీర్చుకునేందుకు, తీరిన వారు మొక్కు చెల్లించుకునేందుకు ప్రపంచ నలుమూలల నుండి వచ్చిన భక్తులతో బారాషాహీద్ దర్గా రొట్టెల పండుగ కిక్కిరిసింది. కులమతాలకతీతంగా కలిసి మెలసి చేసుకొనే ఈ విశిష్ట పండుగ నెల్లూరులో జరగడం అదృష్టం. జనసేన పార్టీ జిల్లా నాయకులు పవన్ కళ్యాణ్ డిప్యూటీ సీఎం అయ్యారని మరింత మంచి పదవులు అధిరోహించాలని ప్రజా రంజక పాలన సాగించాలని ప్రార్ధనలు జరిపారు. 12 మంది వీరులకు స్మారకంగా ప్రతి సంవత్సరం భక్తులు కోర్కెలు తీరుస్తున్న బారాషాహీద్ దర్గా వద్ద ఏర్పాట్లను ఈసారి ప్రజా నాయకులు మున్సిపల్ శాఖామాత్యులు పొంగూరు నారాయణ, నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ అద్భుతంగా తీర్చిదిద్దారు. భక్తులకు ఏ విధమైన అసౌకర్యానికి గురికాకుండా అన్ని వసతులు సమకూర్చారు. ఈ కార్యక్రమంలో గునుకుల కిషోర్, నూనె మల్లికార్జున యాదవ్, జమీర్ భాయ్ తదితరులు పాల్గొన్నారు.

## పొన్నలూరు మండలంలో జనసేన క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమం

శతఘ్ని న్యూస్: కొండెపి, పొన్నలూరు మండలంలో జనసేన క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని పొన్నలూరు మండల నాయకులు, కార్యకర్తలు కలిసి ఒక పండుగ వాతావరణంలో చెయ్యడం జరిగింది. నాయకులు కార్యకర్తలు అందరూ ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు అక్కడ చేరిన అనేక మంది ప్రజలకు సభ్యత్వ నమోదు ప్రక్రియ దానివలన ఉండే ప్రయోజనాలను మరియు భీమా గురించి సి.హెచ్ బాషా చక్కగా వివరించడం జరిగింది. ఈ ప్రోగ్రాం ఇక్కడ రెండవ రోజు అనగా ఆదివారం కూడా కొనసాగనుందని, కాబట్టి ఇంకా ఎవరైనా సభ్యత్వ నమోదు ఇంకా చేయించకుంటే చేయించుకోవలసిందిగా కోరడమైనది. ఈ కార్యక్రమంలో పిల్లిపోగు పీటర్ బాబు, నల్లపు బ్రహ్మయ్య, సి.హెచ్ ఖాదర్ బాషా, దోరడ్ల సుబ్రమణ్యం నాయుడు, పెయ్యల రవి, షేక్ ఖాజవలి, యలమందల మాల్యాద్రి, నూకల హరినారాయణ, కర్ణ తిరుమల రెడ్డి, నూకల లక్ష్మి నారాయణ, గెరికే మహేష్, వెంకటరెడ్డి, తాళ్లూరి నవీన్ మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.



## వరదముంపు సహాయక చర్యలు



శతఘ్ని న్యూస్: కొవ్వూరు నియోజకవర్గం, కొవ్వాడ కాలువ వలన ముంపుకు గురవుతున్న 1500ఎకరాల రైతులు భూములు ఐ.పంగిడి, కొండగూడెం, గోవర్ధనగిరి మెట్ట, ధర్మవరం, కాపవరం గ్రామాల్లో రైతులు అంతా ఆకుమడులు, ఊడ్పులు 80శాతం పూర్తి చేయటం జరిగింది. ఈ ఆకాల వర్షాలు వలన, తుఫాను వలన మొత్తం ఆయకట్టు నీట మునిగింది. ఈ వరదనీరు తగ్గడానికి వానలు తగ్గిన వారం రోజుల వరకు పొలాలు ముంపులోనే ఉండటం జరిగుతుంది. కావున రైతులు నష్టపోవటం జరిగుతుంది. అలాగే ఈ గ్రామాల రైతులు ప్రతి సంవత్సరం అకాల వర్షాలకు చేతికి వచ్చిన పంట కూడా ముంపుకు గురికావడం జరుగుతుంది. ఈ విషయం గురించి వైసీపీ ప్రభుత్వం నాయకులకు, ఇరిగేషన్ డిపార్ట్మెంట్ అధికారులకు, ఆర్డీఓకి జనసేన పార్టీ తరపున లోగడ వినతిపత్రం ఇవ్వడం జరిగింది.వారు వేంటనే కొవ్వాడ కాల్వ ఆక్రమణలను తొలగించి రైతులకు న్యాయం చేస్తామని చెప్పటం జరిగింది. కాని ఇప్పటి వరకు చేయని కారణంగా మరలా ముంపుకు గురై రైతులంతా నష్టాల పాలయారు. ఈ విషయం తెలిసి జనసేన పార్టీ తరపున ఐ.పంగిడి అధ్యక్షులు వాసిరెడ్డి వేంకటేష్, కొప్పాక విజయ్ కుమార్, పెరుగు శివ, మడిచర్ల నాగరాజు, పూటి జగదీష్, గోవిందు అక్కడకు వెళ్ళి రైతులకు కూటమి ప్రభుత్వం తరపున న్యాయం చేస్తామని చెప్పారు.

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

ఆదివారం, 21 జూలై 2024





## ప్రేమ కుమార్ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు అవగాహన సదస్సు



శతఘ్ని న్యూస్: కూకట్ పల్లి, జనసేన పార్టీ తెలంగాణ రాష్ట్ర నాయకులు మరియు కూకట్ పల్లి నియోజకవర్గ ఇంచార్జ్ ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ మల్కాజ్గిరి పార్లమెంటరీ, శేర్లింగంపల్లి నియోజకవర్గం మరియు ఐటీ విభాగ నాయకులతో శనివారం సమావేశం నిర్వహించడం జరిగింది. ప్రేమ కుమార్ గారి వారి నివాసం వద్ద జనసేన నాలుగో విడత సభ్యత్వ నమోదు కార్యక్రమంపై అవగాహన సదస్సు మరియు సభ్యత నమోదు కొరకై కార్యచరణ గురించి చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ గారు మాట్లాడుతూ సభ్యత్వం యొక్క ప్రాముఖ్యత మరియు దాని వల్ల వచ్చే ప్రయోజనాలు వివరించడం జరిగింది. అదేవిధంగా ఈ సభ్యత్వాన్ని తెలంగాణ రాష్ట్ర మొత్తం ఏవిధంగా తీసుకువెళ్లాలి తద్వారా తెలంగాణలో మన జనసేన పార్టీ బలపడుతుంది అని సూచించారు. ప్రతి ఒక్కరూ దీన్ని ఒక యజ్ఞంలా ముందుకు తీసుకెళ్లి వీలైనంత ఎక్కువ సభ్యత్వాలు చేయాలని సూచించారు. అనంతరం ఐటి కోఆర్డినేటర్ మిరియాల శ్రీనివాస్ మాట్లాడుతూ గతంలో ఉపయోగించిన అప్లికేషన్ కంటే కొత్తగా రూపొందించిన సభ్యత్వ అప్లికేషన్ బాగా సులభతరమైనది చెప్పారు. అలాగే పార్టీ క్రియాశీల సభ్యత్వం చేసిన ప్రతి ఒక్కరిని కూడా గౌరవిస్తుందని చెప్పారు. అనంతరము జనసేన పార్టీ కార్యనిర్వాహక ప్రధాన కార్యదర్శి మండలి దయాకర్, కుత్బుల్లాపూర్ జనసేన పార్టీ ఇంచార్జ్ నందగిరి సతీష్, శేర్లింగంపల్లి ఇంచార్జ్ డాక్టర్ మాధవరెడ్డి, కాకుమాను లక్ష్మణ్ రావు పార్టీ బలోపేతంకై తమ అభిప్రాయాలు చెప్పారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి జనసేన పార్టీ జనసేన నాయకులు కోల్లా శంకర్, కలిగినిటి ప్రసాద్, వేముల మహేష్ , అడబాల షణ్ముఖ, పులగం సుబ్బ, ఆవుల రంగబాబు, నూకల మల్లేశ్వరరావు, పసుపులేటి ప్రసాద్, వీర మహిళలు ఇందుమతి, ద్రాక్షాయిని మరియు జనసైనికులు పాల్గొన్నారు.

## పంచాయతీ నిధులను కాజేసినవారిపై కఠిన చర్యలు తీసుకోవాలి.!



శతఘ్ని న్యూస్: సర్వేపల్లి నియోజకవర్గంలోని ముత్తుకూరు మేజర్ పంచాయతీ నిధులు మింగేశారంటూ వెలుగులోకి వచ్చిన నేపథ్యంలో క్షేత్రస్థాయిలో విచారించాలంటూ ముత్తుకూరు మేజర్ పంచాయతీ సర్పంచ్ బూదూరు లక్ష్మి కోరారు. ఈ క్రమంలో శనివారం సర్వేపల్లి నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త బొబ్బేపల్లి సురేష్ నాయుడు జనసేన నాయకులు, కార్యకర్తలతో వెళ్లి ఆమెను కలిసి మద్దతు పలికారు. ఈ సందర్భంగా బొబ్బేపల్లి సురేష్ నాయుడు మాట్లాడుతూ ముత్తుకూరు సర్పంచ్ బూదూరు లక్ష్మి పంచాయితీ నిధులు గల్లంతయ్యాయంటూ డిప్యూటీ సీఎం, జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ కి లేఖ రాయడం జరిగింది. ఈ నేపథ్యంలో తాము ఆమెను కలవగా ఆమె తమకు వాస్తవాలను వివరించడం జరిగింది. గత వైసీపీ ప్రభుత్వంలో సర్వేపల్లి నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహించిన మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి, ముత్తుకూరు మండలాన్ని శాసించిన కాకాణి అనుచరులు మెట్టా విష్ణువర్ధన్ రెడ్డి, ముత్తుకూరు మేజర్ పంచాయతీ వైస్ ప్రెసిడెంట్ అనితారెడ్డి వీళ్ళందరూ ఏకమై పంచాయతీలో నిధులు లేకుండా చేసి గిరిజన మహిళ అయినటువంటి పంచాయతీ సర్పంచ్ లక్ష్మి గారికి తెలియకుండా వీళ్ళు చేతివాటాన్ని ప్రదర్శించి నిధులు కాజేశారంటూ సర్పంచ్ మీడియా సాక్షిగా వాపోయిన విషయం అందరికీ తెలిసిందే. ఈ విషయాన్ని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ దృష్టికి జనసేన పార్టీ ఆధ్వర్యంలో తీసుకువెళ్లాం. సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సహకారంతో దీనిపైన పూర్తిస్థాయిలో విచారణ చేయించి పంచాయతీ నిధులను కాజేసిన వైసీపీ నాయకులపై కఠిన చర్యలు తీసుకోవాలని తాము డిమాండ్ చేస్తున్నాం. గిరిజన సర్పంచ్ అయినటువంటి లక్ష్మికి అండగా రాష్ట్ర ప్రోగ్రాం కమిటీ కన్వీనర్ కొట్టే వెంకటేశ్వర్లు, సర్వేపల్లి నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు గుమ్మినేని వాణి భవాని మద్దతుగా నిలిచారు. ఈ కార్యక్రమంలో ముత్తుకూరు మండల సీనియర్ నాయకులు రహీం, అశోక్, మస్తాన్, కిషోర్, సుమన్, చిన్న తదితరులు పాల్గొన్నారు.

## ఆసక్తి ఉన్నవారికి చెరువుల పరిరక్షణ కమిటీలో చోటు



* **పార్వతీపురం మన్యం జిల్లా, నియోజకవర్గం, మండల కమిటీల ఏర్పాటుకు చర్యలు**
* **ఉత్తరాంధ్ర చెరువుల పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షులు వంగల దాలి నాయుడు**

శతఘ్ని న్యూస్: పార్వతీపురం, ప్రకృతి, మన పూర్వీకులు మనకు ఇచ్చిన అపార సంపద చెరువులు, గెడ్డలు తదితర నీటి వనరులను పరిరక్షించాలన్న ఆసక్తి ఉన్నవారికి ఉత్తరాంధ్ర చెరువుల పరిరక్షణ సమితి జిల్లా, నియోజకవర్గ, మండల కమిటీలలో చోటు కల్పించడం జరుగుతుందని ఉత్తరాంధ్ర చెరువుల పరిరక్షణ సమితి పార్వతీపురం మన్యం జిల్లా అధ్యక్షులు వంగల దాలి నాయుడు తెలిపారు. శనివారం ఆయన పార్వతీపురంలో విలేకరులతో మాట్లాడుతూ ఇటీవల విజయనగరంలో జరిగిన సమితి రాష్ట్రస్థాయి సమావేశంలో తనను జిల్లా అధ్యక్షులుగా వ్యవస్థాపక అధ్యక్షులు మరిశర్ల కృష్ణమూర్తి నాయుడు, రాష్ట్ర అధ్యక్షులు జాగారపు ఈశ్వర ప్రసాద్, ప్రధాన కార్యదర్శి రఘు చక్రవర్తి తదితరులు నియమించారన్నారు. ఈ నేపథ్యంలో పార్వతీపురం మన్యం జిల్లాలో జిల్లా, నియోజకవర్గ, మండల కమిటీలను ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. కాబట్టి చెరువులను నీటి వనరులను కాపాడాలన్న ఆసక్తి, సామాజిక సేవ చేయాలన్న జిజ్ఞాస, పర్యావరణం, ప్రకృతి, జల చక్రాన్ని కాపాడాలన్న ఆలోచన కలిగిన సామాజిక సేవా గుణం కలిగిన వారికి ఆయా కమిటీలలో సముచిత స్థానం ఇవ్వడం జరుగుతుందన్నారు. కాబట్టి పార్వతీపురం మన్యం జిల్లాతో పాటు పాలకొండ, కురుపాం, పార్వతీపురం, సాలూరు నియోజక వర్గాలతో పాటు జిల్లాలోని 15 మండలాలకు ఏర్పాటు చేసే కమిటీలలో ఆయా ప్రాంతాలకు చెందిన వారు 9494012242 సంప్రదించాలని కోరారు. రాజకీయ పార్టీలు, రాజకీయాలతో ప్రమేయం లేకుండా మన వనరులను మనం కాపాడుకోవాలన్న ఆకాంక్ష కలిగిన వారందరికి ఆయా కమిటీల్లో స్థానం కల్పించడం జరుగుతుందన్నారు.